# <u>స్థాయీ సంఘు సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘు సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.10-01-2022 సోమవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 07-01-2022. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/134- ది.06-12-2021న జరిగిన స్థాయీ సంఘు సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/135- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్ సింగ్ నగర్, ముత్యాలంపాడు మరియు ఏ.పి.ఐ.ఐ.సి కాలనీ నందు వర్మి కంపోస్ట్ ప్లాంట్లు కలవు. సదరు వర్మి కంపోస్ట్ ప్లాంట్ల యందు సేకరించబడిన చెత్త నుండి ఎరువును తయారు చేయబడును.

సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగముగా సదరు కంపోస్ట్ ప్లాంట్ల నుండి ఎరువును తయారు చేయడము జరుగుచున్నది. ఇదివరలో విజయవాడ నగరపాలక సంస్థ యందు గల వర్మి కంపోస్ట్ ప్లాంట్ల యందు శ్రీ ఎం.వెంకట సుబ్బారావు, కన్సల్టెంట్ గా 2005వ సంవత్సరము నుండి 2011వ సంవత్సరము వరకు పనిచేసియున్నారు. సదరు వర్మి కంపోస్ట్ ప్లాంట్ల యందు కన్సల్టెంట్ గా శ్రీ ఎం.వెంకట సుబ్బారావు గారిని ది.01-12-2021 నుండి ది.30-11-2022 వరకు 12 నెలల పాటు నెలకు గౌరవ వేతనముగా రూ.20,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలు) ఇచ్చి కార్పోరేషన్ వారి నియమ నిబంధనల ప్రకారము నియమించుటకుగాను మరియు అందులకు అగు వ్యయము నగరపాలక సంస్థ విజయవాడ వారి జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకుగాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-116288/2021)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.105, తేది.05-11-2021 నందు వాయిదా వేయడమైనది ; స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.116, తేది.06-12-2021 నందు వాయిదా వేయడమైనది.)***

3/136- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషన్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుటకు మరియు వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి పరచుటకు విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానంద రెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందు 2005 నుండి మరియు స్టేడియం కాంప్లెక్స్ నందు 2011 నుండి రెండు శిక్షణా కేంద్రములు నిర్వహించబడుచున్నవి.

బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ నందు నిర్వహించుచున్న శిక్షణా కేంద్రమునకు ఇన్స్ట్రక్టర్ గా శ్రీ కోలా సత్యనారాయణ గారు రూ.13000/-లు గౌరవ వేతనముతో పనిచేయుచున్నారు. వీరి సేవలను స్థాయి సంఘము తీర్మానము నెం.31, ది.11.09.2019 ప్రకారం ది.01-08-2019 నుండి 30-06-2020 వరకు 11 నెలలు కాలం పాటు పొడిగించడమైనది. ఈ కాలపరిమితి ది.30-06-2020 తో ముగిసినది.

శ్రీ కోలా సత్యనారాయణ, ఇన్స్ట్రక్టర్ ది.20-09-2021న తన అర్జీ ద్వారా ది.23-06-2020 నుండి ది.31-08-2021 వరకు విజయవాడ చుట్టుగుంట కాంప్లెక్స్ నందు SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటకు రెడీమేడ్ ఫ్యాషన్ డిజైన్ నందు శిక్షణ ఇచ్చుచున్నానని తనను ఇన్స్పెక్టర్ గా ది.02-07-2020 నుండి 31-05-2021 వరకు కొనసాగించవలసినదిగా మరియు తనకు 14 నెలల జీతం ఇప్పించవలసినదిగా కోరినారు.

పై సూచిక 4ను అనుసరించి, శ్రీ కోలా సత్యనారాయణ, ఇన్స్ట్రక్టర్ విజయవాడ చుట్టుగుంట కాంప్లెక్స్ నందు SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటకు రెడీమేడ్ ఫ్యాషన్ డిజైన్ నందు శిక్షణ ఇచ్చుచున్నారు అని COVID-19 సమయంలో ఇందిర ఫ్యాషన్ మహిళల ద్వారా కూడా మాస్క్ లు కుట్టించడం జరిగిందని సక్రమంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి అని ది.23-06-2020 నుండి ది.22-08-2021 వరకు పని చేసిన కాలానికి జీతం చెల్లించవలసినదిగా తమ రిపోర్ట్ ద్వారా శ్రీ యం.కొండ బాబు, C.O., మరియు పి. ఉమా మహేశ్వరీ సి.డి.ఒ గారు తెలియజేసినారు.

కావున శ్రీ కె. సత్యనారాయణ గారి సేవలను ఒక రోజు అనగా 01-07-2020 న నిలుపుదల చేసి మరొక 11 నెలల కాలము పాటు అనగా ది.02-07-2020 నుండి 31-05-2021 వరకు ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనంతో కాంట్రాక్ట్ పద్ధతిపై నెలకు రూ.13000/-లు చెల్లింపుతో వీరి కాలపరిమితిని పొడిగించుటకు స్థాయి సంఘము వారి ఆమోదం కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. యు.4-16388/2004)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.119, తేది.06-12-2021 నందు వాయిదా వేయడమైనది.)***

4/137- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన దుర్గాపురంలోని కర్మల భవనమునకు ఒక సంవత్సర కాలమునకు లీజుకు కేటాయించుట కొరకు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా, శ్రీ కె.పాండురంగారావు గారు బహిరంగ వేలములో హెచ్చు మొత్తము అద్దెను రూ.3,57,000/-లు ఆఫర్ చేసియున్నందున వారికి స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1688, ది.28-02-2014ను అనుసరించి మొదటిసారిగా ది.01-03-2014 నుండి ది.28-02-2015 వరకు ఒక సంవత్సర కాలమునకు లీజుకు కేటాయించటమైనది.

తదుపరి, గౌరవ హైకోర్టు వారి మధ్యంతర ఉత్తర్వులు W.P.No.5340/2015 ననుసరించి ది.01-03-2015 నుండి ది.28-02-2018 వరకు ప్రస్తుత అద్దె రూ.3,57,000/-లపై 33 1/3% పెంపుదల అనగా రూ.4,76,000/-లు వార్షిక అద్దెపై లీజు పొడిగించడమైనది. సదరు W.P. యింకనూ కోర్టులో పెండింగ్ లో వున్నది. మరలా, గౌరవ హైకోర్టు వారి మధ్యంతర ఉత్తర్వులు W.P.No.6825/2018 ననుసరించి ది.01-03-2018 నుండి ది.28-02-2021 వరకు రూ.6,72,390/-లు వార్షిక అద్దెపై లీజు పొడిగించడమైనది. సదరు W.P. dispose అయినది. మరియు లీజుదారుడు ది.28-02-2021 వరకు లీజు మొత్తములు చెల్లించియున్నారు.

తదుపరి, లీజుదారుడు శ్రీ కె.పాండురంగారావు గారు ది.31-12-2020 నాటి లేఖలో Covid-19 మహమ్మారి మూలముగా జరిగిన లాక్ డౌన్ కారణముగా సుమారు 9 నెలల పాటు ఎటువంటి వ్యాపారములు జరగక నష్టపోవుట జరిగినదని, కావున సదరు కర్మల భవనము యొక్క లీజును మరియొక మూడు సంవత్సరములు అనగా ది.01-03-2021 నుండి ది.28-02-2024 వరకు పొడిగించవలసినదిగా కోరినారు. మరియు ది.21-09-2021న రూ.8,29,350/-లు మొత్తము చెల్లించియున్నారు.

కావున, ప్రస్తుతము చెల్లించుచున్న లీజు వార్షిక అద్దె రూ.6,72,390/-లపై 33 1/3% పెంపుదల రూ.2,24,108/-లు పెరశి రూ.8,96,498/-ల వార్షిక అద్దె మరియు GST 18% రూ.1,61,370/-లు కలిపి రూ.10,57,868/-లు చెల్లింపు పద్ధతిన మరియు సదరు కర్మల భవనమును ఒక నెలకు సుమారు 10 లేక 12 కార్యక్రమములు జరుగుచున్నందున, ఒక సంవత్సరమునకు 120 కార్యక్రమములు దృష్టిలో పెట్టుకొని లీజుదారుడికి ఒక్క రోజు అద్దె రూ.7,500/-లు (రూ.8,96,498 / 120 = రూ.7,471/-లు) మరియు GST @ 18% కలుపుకొని లీజుదారుడు సదరు కర్మల భవనము ఒక్క రోజు అద్దె వసూలు చేసుకునే విధముగా, మరియు యితర వస్తువులు అనగా కుర్చీలు, షామియానాలను కర్మల భవన వినియోగదారులు తీసుకొను విషయములో నిర్బంధము చేయరాదు అను నిబంధనతో మరియు అమలులో వున్న లీజు నిబంధనలతో దుర్గాపురం కర్మల భవనము లీజును మరియొక మూడు సంవత్సరములు ది.01-03-2021 నుండి ది.28-02-2024 వరకు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.యస్4-108592/2014)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.122, తేది.06-12-2021 నందు వాయిదా వేయడమైనది.)***

5/138- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కృష్ణలంక, చలసానినగర్ లోని O.D.A కమ్యూనిటీ హాలును శ్రీ యం.శ్రీనివాసరావుకు 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.16-06-2003 నుండి ది.15-06-2006 వరకు ఒక సంవత్సరమునకు లీజు అద్దె రూ.65,000/-లు మరియు సర్వీస్ టాక్స్ తో కలిపి చెల్లించు షరతుపై లీజుకు కేటాయిస్తూ తీర్మానించిన స్థాయి సంఘము తీర్మానము నెం.91, ది.16-06-2003ను చదవడమైనది. అప్పటి నుండి ప్రతి 3 సంవత్సరములకు ఒకసారి లీజు అద్దెపై 33 1/3% పెంపుతో, ది.27-12-2021 వరకు లీజును రెన్యువల్ చేయుచూ లీజు కొనసాగించుట జరుగుచున్నది.

తదుపరి సదరు కమ్యూనిటీ హాలు యొక్క లీజు మరియొక 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.28-12-2021 నుండి ది.27-12-2024 వరకు పొడిగించవలసినదిగా లీజుదారుడు కోరియున్నారు.

స్థానిక కార్పోరేటర్ శ్రీ టి.రామిరెడ్డి గారు గత 15 సంవత్సరములుగా సిద్ధం కృష్ణారెడ్డి కమ్యూనిటీ హాలు (O.D.A కమ్యూనిటీ హాలు) ఒకే లీజుదారుని ఆధీనములో వుండుటవలన శిధిలావస్థకు చేరుకుందని, లీజు కాలపరిమితి ముగియుచున్నందున సదరు కమ్యూనిటీ హాలుకు మరమ్మత్తులు చేయించి డివిజన్ లోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు శుభకార్యములు చేసుకొనుటకు అందుబాటులో వుంచవలసినదిగా కోరియున్నారు. అందుపై, క్షేత్ర స్థాయీ సిబ్బంది వారి రిపోర్టు నందు సదరు కమ్యూనిటీ హాలు నిర్వహణ సక్రమముగా లేదని కమ్యూనిటీ హాలు అపరిశుభ్రంగా ఉంచడము, వెనుక భాగములో చెత్త, చెదారము పేర్చడం, కమ్యూనిటీ హాలు నందు ఉపయోగము

లేని వస్తువులను స్టోర్ చేయడం, షామియాన వస్తువులు వంటసామాగ్రి వుంచడం, వెనుక నిర్మించిన AC sheet షెడ్ జరుగుతున్నదని తెలియజేసినారు.

కావున, O.D.A కమ్యూనిటీ హాలు లీజును ది.28-12-2021 నుండి ది.27-12-2024 వరకు లీజు అద్దె రూ.2,73,877లుపై 33 1/3% పెంచి లీజు అద్దె రూ.91,283/-లు కలిపి రూ.3,65,160/-లు మరియు దానిపై GST (18%) రూ.65,729/-లు కలిపి మొత్తము రూ.4,30,889/-లు చెల్లించు షరతుపై 3 సంవత్సరముల కాలమునకు శ్రీ యం.శ్రీనివాసరావుకు లీజు కొనసాగించుటయా (లేదా) లీజు పొడిగింపును నిలుపుదల చేసి సదరు కమ్యూనిటీ హాలును నగరపాలక సంస్థ అధీనములోనికి తీసుకొని మరమ్మత్తులు నిర్వహించి మరలా టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుటయా అనే విషయములపై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-1231/2003)

**(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.**124, **తేది.**06-12-**2021 నందు వాయిదా వేయడమైనది.)**

6/139- విజయవాడ నగరపాలక సంస్థ రెవిన్యూ వార్డు నెం.29, డో.నెం.3-1-19/1, విద్యాధరపురం నందు శ్రీ ఉప్పలపాటి సుబ్బరాజు S/o.రాఘవరాజు గారి పేరుతో అసెస్మెంట్ నెం. (క్రొత్త) **325025**, ERP.No.1073156919 గల ఆస్తి కలదు. సదరు ఆస్తి నందు భారత కమ్యూనిస్టు పార్టీ (C.P.I) కార్యాలయ భవనము 2014వ సం.ము నందు నిర్మాణము పూర్తి కాబడిన తదుపరి సదరు భవనమునకు ఆస్తిపన్నును రూ.481/-ల నుండి రూ.10,551/-లకు పెంపుదల చేసియున్నారు.

అందుపై, సదరు ఆస్తిపన్ను పెంపుదలపై సంబంధిత ఆస్తి యజమానులు సదరు భవనము యొక్క గ్రౌండ్ ఫ్లోర్ 2010 సం.ము పూర్తి అయినదనియూ సదరు గ్రౌండ్ ఫ్లోర్ నకు 2010వ సం.ము నందు ఆస్తిపన్ను విధిచినారనియూ మరియు మొదటి, రెండవ అంతస్తులు 2014వ సం.ము పూర్తి కాగా నగరపాలక సంస్థ వారు సదరు భవనమునకు సంబంధించిన నేల, మొదటి మరియు రెండవ అంతస్తులకు **01-04**-2010వ సం.ము నుండి ఆస్తిపన్ను విధించినారని తెలియజేయుచూ సదరు ఆస్తిపన్ను విధించబడిన సంవత్సరమును సరిచేయవలసినదిగాను మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఆస్తిపన్నుపై ఇప్పటివరకు గల అపరాధ రుసుమును తగ్గించవలసినదిగా తెలియజేయుచూ సదరు ఆస్తిపన్నును సరిచేసి మరియు అపరాధ రుసుమును

మినహాయింపు యిచ్చినచో సదరు ఆస్తికి సంబంధించిన ఆస్తిపన్నును చెల్లించగలవారమని తెలియజేసియున్నారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ 1955 సెక్షన్ 225(3)నకు అనుబంధముగా సవరించబడిన యాక్ట్ నెం.15, ది.05-08-2013 ప్రకారము "ఒక ఆస్తికి సంబంధించి విధించబడిన ఆస్తిపన్ను యొక్క అసెస్మెంట్ ను సరిచేయు అధికారము కమీషనరు గారికి కలదు". ఆ ప్రకారముగా కమీషనరు గారు తమ ఉత్తర్వుల నందు సదరు ఆస్తికి ది.01-04-2010 నుండి విధించబడిన ఆస్తిపన్నును ది.01-10-2011 నుండి విధించవలసినదిగా ఆదేశించియున్నారు". ఆ ప్రకారముగా దిగువ తెలియజేయబడిన విధముగా సదరు ఆస్తికి సంబంధించి ఆస్తిపన్నును సరిచేయవలసి యున్నది. మరియు ఇప్పటివరకు సదరు అసెస్మెంట్ పై వున్న అపరాధ రుసుమును మినహాయించవలసి యున్నది.

| Instalment | Demand | | Collection | | Balance | |
|---|---|---|---|---|---|---|
| | Tax | Late Payment Penalty | Tax | Late Payment Penalty | Tax | Late Payment Penalty |
| 2010-2011-1 | 10,551 | 17,796 | 269 | 80 | 10,282 | 17,716 |
| 2010-2011-2 | 10,551 | 17,644 | 299 | 52 | 10,252 | 17,592 |
| 2011-2012-1 | 10,551 | 17,280 | 481 | 32 | 10,070 | 17,248 |
| 2011-2012-2 | 10,551 | 17,248 | 481 | 0 | 10,070 | 17,248 |
| 2012-2013-1 | 10,551 | 17,445 | 317 | 5 | 10,234 | 17,440 |
| 2012-2013-2 | 10,551 | 17,248 | 481 | 0 | 10,070 | 17,248 |
| 2013-2014-1 | 10,551 | 17,264 | 481 | 16 | 10,070 | 17,248 |
| 2013-2014-2 | 10,551 | 17,248 | 481 | 0 | 10,070 | 17,248 |
| 2014-2015-1 | 11,001 | 17,718 | 481 | 0 | 10,520 | 17,718 |
| 2014-2015-2 | 11,001 | 17,523 | 0 | 0 | 11,001 | 17,523 |
| 2015-2016-1 | 11,001 | 16,468 | 0 | 0 | 11,001 | 16,468 |
| 2015-2016-2 | 11,001 | 15,202 | 0 | 0 | 11,001 | 15,202 |
| 2016-2017-1 | 11,001 | 13,936 | 0 | 0 | 11,001 | 13,936 |
| 2016-2017-2 | 11,001 | 12,670 | 0 | 0 | 11,001 | 12,670 |
| 2017-2018-1 | 11,001 | 11,404 | 0 | 0 | 11,001 | 11,404 |
| 2017-2018-2 | 11,001 | 10,560 | 0 | 0 | 11,001 | 10,560 |
| 2018-2019-1 | 11,001 | 9,240 | 0 | 0 | 11,001 | 9,240 |
| 2018-2019-2 | 11,001 | 7,920 | 0 | 0 | 11,001 | 7,920 |
| 2019-2020-1 | 11,001 | 6,600 | 0 | 0 | 11,001 | 6,600 |
| 2019-2020-2 | 11,001 | 5,280 | 0 | 0 | 11,001 | 5,280 |
| 2020-2021-1 | 11,001 | 3,740 | 0 | 0 | 11,001 | 3,740 |
| 2020-2021-2 | 11,001 | 2,640 | 0 | 0 | 11,001 | 2,640 |
| 2021-2022-1 | 11,001 | 1,320 | 0 | 0 | 11,001 | 1,320 |
| 2021-2022-2 | 11,001 | 0 | 0 | 0 | 11,001 | 0 |
| **Total:** | **2,60,424** | **2,91,394** | **3,771** | **185** | **2,56,653** | **2,91,209** |
| **TOTAL BALANCE (Tax + Late Payment Penalty)** | | | | | **5,47,862** | |

కావున అసెస్మెంట్ నెం.1073156919 నకు సంబంధించి ది.01-04-2010 నుండి విధించబడిన ఆస్తిపన్ను డిమాండును ది.01-10-2011 నుండి సరిచేయుటకు మరియు సదరు అసెస్మెంట్ యొక్క ఆస్తిపన్నుపై గల అపరాధ రుసుము రూ.2,91,209/-లను A.P. మున్సిపల్ యాక్టు సెక్షన్ 281 ప్రకారము write off చేయుటకు గాను స్థాయీ సంఘము వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎ1-152697/2014)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.130, తేది.06-12-2021 నందు వాయిదా వేయడమైనది.)***

7/140- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బ్రహ్మానందరెడ్డి కమర్షియల్ కాంప్లెక్స్ నందు ప్రస్తుతము ఖాళీగా గల షాపు నెం.6, 11, 13 & 7 (SC) లను టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా లీజుకు కేటాయించుటకు గాను టెండరు పిలవడమైనది.

సదరు టెండరు నోటీసును అనుసరించి బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ షాప్ నెం. 7 (SC)నకు ముగ్గురు టెండర్లు ధాఖలు చేసినారు. మిగిలిన మూడు జనరల్ షాపులకు ఎవరు టెండర్లు దాఖలు చేసియుండలేదు. సదరు 7 (SC) షాపునకు దాఖలు చేసిన టెండర్ వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలియజేయడమైనది.

| వ. నెం. | షాపు నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అద్దె రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన అద్దె రూ. | బహిరంగ వేలము నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 7 (SC) | పార దుర్గాప్రసాద్ | 460/- | 6130/- | 3000/- | 2800/- DD.No.065880, Dt.21-10-2021 of Indian Bank |
| | | పగిడి అరుణ | 460/- | 1111/- | -NIL- | 2760/- DD.No.835194, Dt.23-10-2021 of SBI |
| | | నామాల కోటేశ్వరరావు | 460/- | 2950/- | 3100/- | 2760/- DD.No.764140 Dt.22-10-2021 of SBI |

కావున, బ్రహ్మానందరెడ్డి కమర్షియల్ కాంప్లెక్స్ నందలి షాపు నెం. 7 (SC)నకు హెచ్చు మొత్తము అద్దె ఆఫర్ చేసిన శ్రీ పార దుర్గాప్రసాద్ గారి టెండరు రూ.6,130/-లను ఆమోదించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N5-113387/2021 – E.No.899975)

8/141- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II కార్యాలయము పరిధిలో 21A వ వార్డు నందు M/s. రామ్ మోహన్ ఫ్రీ లైబ్రరీ & రీడింగ్ రూమ్ Dr.No.27-37-125 బకింగ్ హామ్ పేట, ఎం.జి.రోడ్, విజయవాడలో గల ఆస్థి అసెస్మెంట్ నెం.1073085582 నకు (1) మెమో నెం.MAU01-MUNA/217/2021-J issued by MA&UD(J1) Department, dt.17-03-2021, (2) Lr.Roc.No.14034/142/2021- K Section, CDMA, Guntur, dt.03-04-2021 వారిచే జారీ చేయబడిన మెమో నందు ఆస్థి పన్ను మినహాయింపును పరిశీలించవలసినదిగాను మరియు తగు చర్యలు తీసుకోవలసినదిగాను ఆదేశించినారు. (3) కమీషనర్ గారు ఎండార్స్ చేసిన సదరు రిఫరెన్స్ భారత ఉప రాష్ట్రపతి గారి ఆఫీస్ నుండి జారీ చేయబడిన ఆదేశములననుసరించి సదరు పన్ను మినహాయింపు విషయమును స్థాయి సంఘము వారి అనుమతి కోరడమైనది.

సదరు ఎండార్సుమెంటు No.Rc.A6-122296/2020, Dt.17/09/2021ని అనుసరించి M/s. రామ్ మోహన్ ఫ్రీ లైబ్రరీ & రీడింగ్ రూమ్, విజయవాడకు సంబంధించిన ఆస్థి పన్ను పరిశీలించగా ది.01-04-1997 నుండి 31-03-2022 నాటికి మొత్తం బకాయిలు రూ.18,81,599/- (ఆస్థి పన్ను

రూ.6,52,341/- మరియు పెనాల్టీ రూ.12,29,258/-) చెల్లించవలసినదిగా తెలియపరచినను సదరు సంస్థ ఆస్థి పన్ను కట్టకుండా పన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరుతున్నారు మరియు సదరు సంస్థకు M/s. రామ్ మోహన్ ఫ్రీ లైబ్రరీ & రీడింగ్ రూమ్ కు సంబంధించిన రిజిస్టర్డ్ డాకుమెంట్స్ మరియు సదరు సంస్థ లైబ్రరీ నడుపుటకు గాను గవర్నమెంట్ వారిచే జారీచేయబడిన అనుమతి పత్రం సమర్పించియుండలేదు.

కావున సదరు GHMC Act 1955 నందు లైబ్రరీకి ఆస్థి పన్ను మినహాయింపు విషయముపై ఏ విధమైన ఆదేశములు లేనందున సదరు సంస్థ M/s. రామ్ మోహన్ ఫ్రీ లైబ్రరీ & రీడింగ్ రూమ్ విజయవాడ వారు కోరుతున్న విషయముపై "పూర్తిగా ఆస్థి పన్ను మినహాయింపు మరియు పన్ను బకాయిలు రూ.18,81,599/-లు రద్దుచేయవలసినదిగా" కోరుచున్నందున గవర్నమెంట్ వారే ఈ విషయముపై తగు నిర్ణయం తీసుకొనవలసినదిగా కోరుటకుగాను స్థాయి సంఘం వారిని ఈ విషయముపై అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.A6-27933/1991)

9/142- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సర్కిల్-I ఏరియాలోని వివిధ కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజు కాలము 25 సంవత్సరముల లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజు ఆయా షాపుల ఎదురుగా తెలిపిన కాలము నందు లీజు రెన్యువల్ చేయుచూ తీర్మానించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెంబరు నెం. SCR No.SC/2020-2021/9/81, తేది.07-10-2021 ను చదవడమైనది.

అందు లీజు రెన్యువల్ కు ప్రతిపాదించిన పట్టిక నందలి సీరియల్ నెంబరు 81 నుండి 146 వరకు గల షాపుల లీజు రెన్యువల్ కాలము టైపింగ్ ఎర్రర్ కారణముగా తప్పుగా పేర్కొనడమైనది.

కావున, సదరు తప్పుగా పేర్కొనిన షాపుల యొక్క లీజు కాలమును సవరించి రెన్యువల్ చేయుటకు ప్రతిపాదించిన షాపుల నెంబర్లు ఈ దిగువ తెలిపిన పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యువల్ సవరణకు ప్రతిపాదించిన షాపు నెంబర్లు | లీజు రెన్యువల్ సవరణకు ప్రతిపాదించిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ | B224, B226, B227, B228, B229, C20, C21, C28, C31, C32, C49, C50, C53, C54, C60, C65, C82, C83, C87, C90, C94, C97, C116, C126, C131, D15, D18, D19, D22, D25, D26, D30, D33, D56, D59, D64, D66, D81, D84, D85, D121, D122, D124, D128, D129, D132, FBL1, FF2, FF10, FF15, FF40, FF45, FF46, FF59, FF62, FF64, FF78, FF94, FF95, FF99, FF101, FF111, FF121, FF122, FF127 & FF129 | 66 |
| | | మొత్తము షాపులు | 66 |

పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, ప్రస్తుతపు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరుస్తూ, ఆయా షాపులకు ఎదురుగా సవరించుటకు ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N1-117030/2021)

10/143- విజయవాడ నగర పాలక సంస్థ మధ్య నియోజకవర్గము 58వ డివిజన్ లోని తోట వారి వీధి 11 వ క్రాస్ రోడ్డ్ కు (దక్షిణం వైపు) L&T డిపార్టుమెంటు వారు డ్రైనును నిర్మించి మధ్యలో వదిలేసినారు. ఈ డ్రైను తోట వారి వీధి మెయిన్ రోడ్డు నుండి భరతమాత రోడ్డును కలుపుకుంటూ బుడమేరు లోకి వెళ్ళుచున్నది. L&T డిపార్టుమెంటు వారు డ్రైనును మధ్యలో 175.00 మీ. వదిలేయడం వలన వర్షపు నీరు పారుదల లేక రోడ్లు మొత్తం మునిగిపోతున్నవి. సదరు ఈ రోడ్లపై నీరు నిలువ ఉండటం వలన స్థానిక ప్రజలకు అనేక రకమైన ఆరోగ్య సమస్యలు మరియు సదరు పాదచారులు మరియు వాహనదారులు ఈ రోడ్ల యందు సంచరించుటకు అనేక ఇబ్బందులకు గురి అగుచున్నారు. ఆ ప్రాంతము నందు కనెక్టింగ్ డ్రైను నిర్మాణము చేయవలసిన ఆవశ్యకత ఉన్నందున తోట వారి వీధి 11 వ క్రాస్ రోడ్డ్ కు (దక్షిణం వైపు) L&T గ్యాప్ భాగమునకు అంచనాలు తయారు చేయబడినవి.

| వరుస సంఖ్య | పని పేరు | అంచనా విలువ ( రూ. లక్షలలో) |
|---|---|---|
| 1 | Construction of RCC drain (gap connection) left over in Storm Water Drains project (L&T) at East side of Thota Vari street 11th road (south side) in 58th division. | 39.65 |

పైన తెలుపబడిన పనిని, ఆ పనికి ఎదురుగా చూపబడిన అంచనా వ్యయముతో చేపట్టుటకు గాను సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలనా ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.E11-100271/2021)

11/144- కౌన్సిల్ వారి తీర్మానము నెం.117, Dt.12-02-2020ను చదవడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి సర్క్యులర్ నెంబర్:8938/2009-MS, Dt.06-04-2016, ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వుల ప్రకారము రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలు కార్పోరేషన్ ల యందు వీధి కుక్కల కుటుంబ నియంత్రణ కొరకు తగు చర్యలు చేపట్టవలసినదిగా సూచించినారు, అందులో భాగముగా వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించవలసినదిగా తగు సూచనలను చేసినారు.

విజయవాడ నగర పాలక సంస్థ యందు ఆగష్టు–2016 నుంచి వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించుచున్నది. ప్రస్తుతము సదరు ఆపరేషన్లు చేయు సంస్థ వారి అగ్రిమెంట్ కాలము పూర్తి అయినందున తిరిగి ది.17-12-2019న ది హిందు దినపత్రిక నందు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ టెండర్ నోటిఫికేషన్ ద్వారా టెండర్లు నిర్వహించడమైనది. సదరు RFP నందు M/s.Navodaya Vet Society, Hyderabad వారు తక్కువ ధర రూ.1150/-లు ఒక కుక్క ఆపరేషన్ ఛార్జీలు (అన్ని ఛార్జీలతో కలిపి) నమోదు చేసియున్నారు. కౌన్సిల్ వారి తీర్మానము నెం.117, Dt.12-02-2020 నందు సదరు M/s.Navodaya Vet Society, Hyderabad వారి RFP ని ఆమోదించియున్నారు. సదరు సొసైటీ, నగర పాలక సంస్థతో అగ్రిమెంట్ కుదుర్చుకొని ది.27-01-2021 వరకు 3,654 నెంబర్ల వీధి కుక్కలకు

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించడమైనది. సదరు అగ్రిమెంట్ కాలపరిమితి ది.27-01-2021తో ముగిసినది.

కోవిడ్-19 మరియు విజయవాడ నగరపాలక సంస్థ సార్వత్రిక ఎన్నికల సందర్భముగా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (RFP) పిలవక నగరములో కుక్కలు అధికముగా ఉన్నందున అత్యవసరమైన సందర్భములో సదరు ఏజెన్సీ అయిన M/s.Navodaya Vet Society, Hyderabad వారిచే వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్సు ది.28-01-2021 నుండి ది.02-07-2021 వరకు మొత్తము 2,573 లకు నిర్వహించడమైనది. ఆ తదనంతరము కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్సు చేయుటకుగాను రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (RFP) ఆహ్వానించడమైనది.

కావున, ది.28-01-2021 నుండి ది.02-07-2021 వరకు మొత్తము 2,573 సెంబర్ల వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్సు నిర్వహించి యున్నందున M/s.Navodaya Vet Society, Hyderabad వారికి రూ.29,58,950/- (2573 Nos. X Rs.1150/- per each dog sterilization charges = Rs.29,58,950/-) చెల్లించుటకు గాను మరియు సదరు మొత్తమును వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్సు పద్దు కింద 2021-2022 సంవత్సరములో బడ్జెట్ లో చూపబడిన రూ.50 లక్షల నుండి ఖర్చు చేయుటకుగాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F4-137859/2019)

12/145- కౌన్సిలు వారి తీర్మానం సెం.117, తేది.12-02-2020 ను చదవడమైనది.

విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో మొత్తము 64 శానిటరీ డివిజన్లు కలవు. సదరు శానిటరీ డివిజన్ల యందు మరియు నగరములో మొత్తము సుమారుగా 6,000 వీధి కుక్కలు గలవు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము సదరు వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించవలసియున్నది. 2020-2021 సంవత్సరానికి రిక్వెస్ట్ ప్రపోజల్స్ పిలువగా మెస్సర్స్ నవోదయా వెట్ సొసైటీ వారు అతి తక్కువ ధర రూ.1150/- నమోదు చేసినారు. సదరు ఒక సంవత్సరము యొక్క కాలపరిమితి ది.27-01-2021 లో ముగిసినది. సదరు మెస్సర్స్ నవోదయా వెట్ సొసైటీ వారి యొక్క ప్రపోజల్ ను కౌన్సిలు వారి తీర్మానము సెం.117, తేది.12-02-2020 నందు ఆమోదించియున్నారు.

2021-2022వ సంవత్సరానికి వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు రిక్వెస్ట్ ప్రపోజల్స్ ను తేది.27-08-2021 ఆంధ్ర జ్యోతి మరియు డక్కన్ క్రానికల్ పేపర్ల యందు ప్రకటన ఇవ్వగా ఈ క్రింది పేర్కొనబడిన ఏజన్సీలు పాల్గొని ఈ క్రింది విధముగా ధరను నమోదు చేసి యున్నారు.

| వరుస సెం. | ఏజన్సీ పేరు | నమోదు చేసిన ధర రూ. లు. |
|---|---|---|
| 1 | మెస్సర్స్ ఛారిటబుల్ వెల్ఫేర్ సొసైటీ భోపాల్ | రూ.1,550/- (ఒక కుక్క ఆపరేషన్ కు అన్ని చార్జీలతో కలిపి) |
| 2 | మెస్సర్స్ నవోదయూ వెట్ సొసైటీ హైదరాబాదు | రూ.1,450/- (ఒక కుక్క ఆపరేషన్ కు అన్ని చార్జీలతో కలిపి) |
| 3 | మెస్సర్స్ వెట్ సొసైటీ సికింద్రాబాద్ | రూ.1,600/- (ఒక కుక్క ఆపరేషన్ కు అన్ని చార్జీలతో కలిపి) |

పైన పేర్కొనబడిన మూడు ఏజన్సీలలో మెస్సర్స్ నవోదయా వెట్ సొసైటీ హైదరాబాదు వారు మిగిలిన వారి కన్నా తక్కువ ధర రూ.1,450/- ఒక కుక్క ఆపరేషన్ కు అన్ని చార్జీలతో కలిపి నమోదు చేసినారు. ఆ తదనంతరము సంప్రదింపులకు పిలువగా ది.29-11-2021న మెస్సర్స్ నవోదయా వెట్ సొసైటీ హైదరాబాదు వారు హాజరై వారి యొక్క ధరను రూ.1,450/- నుండి రూ.1,350/- నకు తగ్గించు కొనడమైనది.

కావున మెస్సర్స్ నవోదయా వెట్ సొసైటీ హైదరాబాదు వారు నమోదు చేసిన ధరను రూ.1,350/- (అక్షరాల ఒక వెయ్యి మూడు వందల యాభై రూపాయలు) మాత్రమే ఒక వీధి కుక్కకు ఆపరేషన్ చేయు నిమిత్తము అన్ని పన్నులతో కలిపి ఆమోదించు విషయములో తగు నిర్ణయం చేయవలసినదిగాను మరియు సదరు ఖర్చును 2021-2022 సంవత్సరము బడ్జెట్ అంచనాల యందు

కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ల పద్దు నుండి చూపబడిన మొత్తము రూ.50 లక్షలు నుండి 230-80-21 పేజీ నెం.46 ఖర్చు చేయుటకుగాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్ 4-112895/2021)

13/146- రాజీవ్ గాంధీ మార్కెట్, విజయవాడ హోల్ సేల్ కూరగాయలు వ్యాపారులు వెల్ ఫేర్ అసోసియేషన్ వారు గౌరవనీయులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్, ఎండోమెంట్ మినిస్టర్ గారి ద్వారా అర్జీ దాఖలు చేసినారు. సదరు అర్జీ నందు 1) మార్కెట్ వద్ద రోడ్డు అస్తవ్యస్తముగా వున్నది కావున రోడ్డు నిర్మించవలసిందిగా, 2) త్రాగు నీరు సౌకర్యము కల్పించవలసిందిగా, 3) మార్కెట్ ఈ శాన్యం భాగంలో ఉన్న యూరినల్స్ ను వెనుకకు మార్చవలసిందిగా కోరియున్నారు.

.

కావున, అధికారుల ఆదేశముల మేరకు 37వ డివిజన్ నందు ఫ్లవర్ మార్కెట్ రోడ్డు వి.యం.సి మెయిన్ ఆఫీస్ నుండి ఫ్లవర్ మార్కెట్ వరకు పాడైన ప్రదేశములలో రోడ్డును ఇంప్రూవ్ మెంటు చేయుటకు 2021-22 ఎస్.ఎస్.ఆర్. ప్రకారము **రూ.41.25** లక్షలకు అంచనాలు తయారుచేయటమైనది.

సదరు ప్రతిపాదించిన సిమెంట్ రోడ్డు

1) పొడవు = 134.00 మీటర్లు X వెడల్పు 4.60 మీటర్లు.

2) రోడ్డుకు ఇరువైపులా మార్జినులకు 311.00X2.50మీటర్లు వెడల్పుతో సి.సి రోడ్డు ఏర్పాటు.

3) మార్కెట్ ముందు మరియు లోపల 95.00 మీటర్లు పొడవు పైపులైను గాడికి సి.సి వేయుట.

4) మార్కెట్ ఈ శాన్యం భాగంలో ఉన్న యూరినల్స్ వెనుకకు మార్చుట.

అంచనా విలువ రూ.**41.25** లక్షల రూపాయలు నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు కొరకు స్టాండింగ్ కమిటి వారి ముందు ఉంచడమైనది.

(ఆర్.సి.ఇ6-115546/2021)

14/147- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-12-2021 నుండి ది.31-12-2021వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

15/148- "విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని వర్క్స్ డివిజన్-III నందు 2వ డివిజన్ లో బెల్లెహాం నగర్ నందు దేవినేని నగర్ హిల్ ఏరియాలో మెట్లు, లాండింగ్స్ మరియు Drains పాడైపోయినవి. కావున వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అగుతున్నారు. అందువలన గౌ. డిప్యూటీ మేయరు శ్రీమతి బెల్లం దుర్గ గారు స్టాండింగ్ కమిటీ నందు పెట్టుటకు గౌ. మేయరు గారిని కోరగా అంగీకారం తెలిపినారు.

అందుపై అధికారుల ఆదేశముల మేరకు మెట్లు, లాండింగ్స్ మరియు Drains పాడైపోయిన స్థానములో క్రొత్తగా మెట్లు, లాండింగ్స్ మరియు డ్రైన్ నిర్మించుటకు రూ.20,55,000/-లతో అంచనాలు తయారు చేయడమైనది.

సదరు పనిని చేపట్టుటకు గాను 2021-22వ సంవత్సరమునకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి పనిని చేపట్టుటకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE-III/100364/2022)

16/149- "విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్స్ డివిజన్-III నందు 6వ మరియు 7వ డివిజన్ ల నందు కొండ ప్రాంతములో గల గంగానమ్మ వీధి మరియు గుమ్మడి ప్రకాశరావు వీధి మరియు క్రాస్ రోడ్లకు మెట్లు, లాండింగ్స్ మరియు Drains పాడైపోయినవి. కావున వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అగుతున్నారు. అందువలన గౌ. డిప్యూటీ మేయరు శ్రీమతి బెల్లం దుర్గ గారు స్టాండింగ్ కమిటీ నందు పెట్టుటకు గౌ. మేయరు గారిని కోరగా అంగీకారం తెలిపినారు.

అందుపై అధికారుల ఆదేశముల మేరకు మెట్లు, లాండింగ్స్ మరియు Drains పాడైపోయిన స్థానములో క్రొత్తగా మెట్లు, లాండింగ్స్ మరియు డ్రైన్ నిర్మించుటకు రూ.30,70,000/-లతో అంచనాలు తయారు చేయడమైనది.

సదరు పనిని చేపట్టుటకు గాను 2021-22 వ సంవత్సరమునకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి పనిని చేపట్టుటకు స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE-III/100365/2022)

17/150- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలో 5వ డివిజన్ లో అరుళ్ నగర్ ఏరియాలో నగర పాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలము వున్నది మరియు అరుళ్ నగర్, విజయనగర్ కాలనీ, పెదబావి సెంటర్, క్రీస్తురాజపురం కొండ ప్రాంతంలో ఏ విధమైనా కమ్యూనిటీ హాలు లేదు.

పైన తెలిపిన ఏరియాలో ఎక్కువగా పేద ప్రజలు వుండుట వలన 5వ డివిజను కార్పోరేటరు గారు పైన తెలిపిన నగర పాలక సంస్థకు చెందిన అరుళ్ నగర్ ఏరియాలో వున్న ఖాళీ స్థలములో కమ్యూనిటీ హాలును నిర్మించవలసిందిగా కమీషనరు గారిని కోరడమైనది.

ఇందు నిమిత్తం ప్రజల అవసరాల దృష్ట్యా ఎగ్జిక్యూటివ్ ఆథారిటీ వారు అరుళ్ నగర్ ఏరియాలో వున్న ఖాళీ స్థలములో కమ్యూనిటీ హాలు నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

కావున ఎగ్జిక్యూటివ్ ఆథారిటీ వారి ఆదేశముల ప్రకారము విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన అరుళ్ నగర్ ఏరియాలో వున్న ఖాళీ స్థలములో కమ్యూనిటీ హాలు నిర్మించుటకు అంచనాలు తయారు చేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S.No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction Of Community Hall on VMC Vacant site at Arul nagar area in 5th Division | 39.96 |
| | Total | 39.96 |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పైన తెలుపబడిన పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.39.96 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.
(Rc.EE-III- 100358/2022)

18/151- విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన బియ్యపుకొట్ల బజార్ కమర్షియల్ కాంప్లెక్స్ నందు ఖాళీగా గల షాపు నెం.1,2(SC), 3, 4 & 5 లను టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా లీజుకు కేటాయించుటకు గాను టెండర్ పిలవడమైనది.

సదరు టెండరు నోటీసును అనుసరించి బియ్యపుకొట్ల బజార్ కమర్షియల్ కాంప్లెక్స్ షాప్ నెం. 1,2(SC),5 నకు ఇద్దరు చొప్పున టెండర్లు ధాఖలు చేసినారు. షాపు నెం.3, 4 లకు సింగిల్ టెండర్లు దాఖలు చేసియున్నారు. సదరు షాపులకు దాఖలు చేసిన టెండర్ వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలియజేయడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. DD No. Bank Name & Date | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 1 | గుంజ వెంకటరావు | 1,47,852/- | 1,49,500/- | 1,51,000/- | 36,970/- 011082 HDFC Bank 16-02-21 revalidate on 04-01-2022 | 4,107/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | | గోగుల అజయ్ కుమార్ | 1,47,852/- | 1,48,500/- | 1,50,500/- | 36,970/- 947423 BOB, 16-02-21 | 4,107/- | - |
| 3 | 2 (SC) | పులి సువర్ణ రాజు | 1,47,852/- | 2,11,000/- | 1,82,000/- | 36,970/- 947424 BOB 16-02-21 New DD 947609 BOB on 04-01-2022 | 260/- | హెచ్చు టెండరుదారుడు |
| 4 | | కె.సంధ్య | 1,47,852/- | 2,00,099/- | 1,80,000/- | 36,970/- | 260/- | - |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 3 | గొట్టిపర్తి నాగసీత | 1,47,852/- | 1,61,117/- | 1,61,000/- | 36,970/- 076957 of CBI 15-02-21 New DD 153160 CBI on 05-01-2022 | 4,107/- | సింగిల్ టెండరుదారుడు |
| 6 | 4 | వాజా బాలాజి | 1,47,852/- | 1,50,000/- | 1,51,000/- | 36,970/- 555994 KMB 15-02-21 revalidate on 04-01-2022 | 4,107/- | సింగిల్ టెండరుదారుడు |
| 7 | 5 | వాజా త్రిశుల్ | 1,47,852/- | 1,53,000/- | 1,51,500/- | 36,970/- 555993 KMB 15-02-21 revalidate on 04-01-2022 | 4,107/- | హెచ్చు టెండరుదారుడు |
| 8 | | గొట్టిపర్తి శ్రీనివాసరావు | 1,47,852/- | 1,48,000/- | 1,52,000/- | 36,970/- 947425 16-02-21 of BOB | 4,107/- | |

కావున, బియ్యపుకొట్ల బజార్ కమర్షియల్ కాంప్లెక్స్ నందలి షాపు నెం. లు 1నకు గుంజ వెంకటరావు 2(sc)నకు పులి సువర్ణ రాజు, 5 నకు వాజా త్రిశుల్ లు గుడ్ విల్ హెచ్చు మొత్తము ఆఫర్ చేసియున్నందున 3 నకు గొట్టిపర్తి నాగసీత 4 నకు వాజా బాలాజి గార్లు సదరు షాపులకు సింగిల్ టెండర్లను ఆమోదించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

